నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 11 | సంచిక: 501 | గురువారం, 17 అక్టోబర్, 2024 | పేజీలు - 4 | వెల : 3/-







## సిద్దిపేటలో ఔరా అనిపిస్తోన్న అక్కాచెల్లెళ్లు

- ఇద్దరు కాదు ఏకంగా నలుగురు అక్కాచెల్లెళ్ల వైద్యులుగా మారేందుకు సిద్ధం
- ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా వారు మా ఇష్టాన్ని కాదనకుండా ఎంబీబీఎస్ చదవిస్తున్నారని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.
- ఎన్ని ఒడుదుడుకులు ఎదురైనా వారిని డాక్టర్లగా నిలబెడతామని అంటున్నారు
- పిల్లలు అంటే ఇలా ఉండాలని పలువురు తల్లిదండ్రులు అనుకుంటున్నారు.

మిగత 2 లో




## రహదారుల విస్తరణకు బ్రేక్!

- ముందుకు సాగని నాలుగు లేన్ల రోడ్ల పనులు
- ప్రారంభించి ఏడాదైనా పూర్తికాని వైనం
- యాచారం మండలంలో రోడ్ల విస్తరణ పనులకు మోక్షమెప్పుడో?
- వాహనదారులకు తప్పని ఇబ్బందులు




యాచారం, అక్టోబరు 16 : బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన ఫార్మాసిటీ రోడ్డు పనులు మధ్యంతరంగా ఆగిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఏడాది క్రితం పనులు చేపట్టగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆర్అండ్‌బీ రోడ్డు పనులు ఆగిపోయాయి. కందుకూరు మండలంలోని మీర్‌ఖాన్‌పేట నుంచి యాచారం మండల కేంద్రం వరకు ఉన్న రోడ్డును నాలుగు లేన్ల రహదారిగా విస్తరణ పనులు చేపట్టేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.78 కోట్లు కేటాయించింది. నందివనపర్తి నుంచి మేడిపల్లి ఫార్మాసిటీ వరకు నాలుగు లేన్ల రహదారి విస్తరణకు రూ.48 కోట్లు కేటాయించింది. శ్రీశైలం జాతీయ రహదారి నుంచి మీర్‌ఖాన్‌పేట సమీపం వరకు రూ.32 కోట్ల నిధులతో నాలుగు లేన్ల రహదారి పూర్తయింది. అయితే, ఈ రహదారిపై పలుచోట్ల డివైడర్లు పాడైపోయాయి. రోడ్డు పనుల పూర్తికి నిధులు కేటాయించారా? లేకపోతే అసలు విడుదల కాలేదా అని స్థానికులు చర్చించుకుంటున్నారు.

మిగత 2 లో

### చెన్నైని అతలాకుతలం చేస్తున్న వరదలు

- హైదరాబాద్ భవిష్యత్తులో మరో చెన్నై కానుందా?
- హైడ్రా కూల్చివేతలపై ఆసక్తికర చర్చ





చెన్నై నగరాన్ని వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. తమిళనాడు రాజధానితో పాటు దాని పరిసర జిల్లాల్లో రెండు రోజులుగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. చెన్నైలో పలు ప్రాంతాల్లో 10 సెంటీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైంది. వరదలు పెద్ద ఎత్తున పోటెత్తడంతో నగరవాసులు నరకం అనుభవిస్తున్నారు.

## ఐఏఎస్‌ల పిటిషన్‌ను డిస్మిస్ చేసిన తెలంగాణ హైకోర్టు

- ఏపీలో రిపోర్టు చేయాల్సిందేనని తేల్చి చెప్పిన న్యాయస్థానం
- ఆమ్రపాలి సహా నలుగురు ఐఏఎస్‌లను రిలీవ్ చేయనున్న తెలంగాణ ప్రభుత్వం
- ఇలాంటి వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటే సమస్య మరింత జటిలం అవుతుందని హైకోర్టు అభిప్రాయపడింది.

మిగత 2 లో



కేంద్రం ఇటీవల బదిలీ చేసిన ఐఏఎస్ అధికారులకు తెలంగాణ హైకోర్టులోనూ ఊరట దక్కలేదు. క్యాట్ తీర్పును సవాల్ చేస్తూ ఏడుగురు ఐఏఎస్ అధికారులు తెలంగాణ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఐఏఎస్ అధికారులు రొనాల్డ్ రాస్, వాకాటి కరుణ, ఆమ్రపాలి కాటా, వాణీప్రసాద్, హరి కిరణ్, శివశంకర్, సృజన పిటిషన్ దాఖలు చేశారు.

### కూకట్ పల్లిలో ఎకరం భూమి కొన్న వ్యాపారి

- 6 కోట్లకు గానూ 3 కోట్లు చెల్లింపు
- చివరికి ఆ స్థలం చెరువులో ఉన్నట్టు తెలిసి షాక్




హైదరాబాద్‌లో ఖరీదైన ఏరియాల్లో కూకట్ పల్లి ఒకటి. అక్కడ భూములు, ఇండ్ల రేట్లు కూడా అదే స్థాయిలో ఉంటాయి. అక్కడి జీవన విధానం కూడా అంతే లగ్జరీగా ఉంటుంది. పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్, విద్యాసంస్థలు కూడా అక్కడ ఎక్కువగా ఉండటంతో పాటు గచ్చిబౌలి, మియాపూర్ లాంటి వర్కింగ్ ప్లేస్‌లకు అతిదగ్గరగా ఉండటం వల్ల.. కూకట్‌పల్లి ప్రాంతానికి అంత డిమాండ్ ఉంటుంది.

## ఏపీలో భారీ వర్షాలు

- పలు జిల్లాలలో స్కూళ్లకు సెలవు
- తీరం దాటనున్న వాయుగుండం
- గురువారం కూడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరిస్తోంది.
- మరోవైపు తెల్లవారుజామున వాయుగుండం తీరం దాటుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.
- అనంతరం క్రమంగా బలహీనపడుతుందని అంచనా వేసింది.

మిగత 2 లో



### నేడు కొత్త టీచర్లకు పోస్టింగులు



తెలంగాణలో డీఎస్సీ-2024 ద్వారా నియామక పత్రాలు అందుకున్న 10,006 మంది కొత్త టీచర్లకు మంగళవారం పాఠశాల విద్యాశాఖ అధికారులు పోస్టింగులు ఇవ్వనున్నారు. నూతన టీచర్లు ఆయా డీఈఓలు సూచించిన కార్యాలయాల్లో జరిగే కౌన్సెలింగ్‌కు హాజరుకావాల్సి ఉంటుంది. వారు తమకు కేటాయించిన పాఠశాలల్లో ఈనెల 16వ తేదీన చేరాల్సి ఉంటుంది. పోస్టింగ్‌ల కేటాయింపు నేడు దాదాపు పూర్తవుతుందని, ఏవైనా మిగిలితే వాటికి బుధవారం కూడా జరుగుతుందని విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి.

### ఈ ప్రాంతాల్లో మద్యం బ్యాన్




ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తిరుపతిలో కొన్ని ప్రాంతాల్లో మద్యం షాపుల ఏర్పాటుపై నిషేధం విధించింది. భక్తులు తిరుపతి మీదుగానే తిరుమలకు వెళ్లాల్సి ఉంది. తిరుపతి నుండి తిరుమలకు వెళ్లే మార్గాలలోని ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్, విష్ణు నివాసం, కపిలతీర్థం, అలిపిరి, స్విమ్స్, రుయా ఆసుపత్రి సర్కిల్ వరకు ఉన్న బైపాస్ రోడ్డులో మద్యం దుకాణాలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు.

## ఏపీలో అన్న క్యాంటీన్ల భవనాలకు రంగు

- హైకోర్టును ఆశ్రయించిన చంద్రశేఖర్ రెడ్డి
- కోర్టు కీలక వ్యాఖ్యలు.. విచారణ వాయిదా

ఆంధ్రప్రదేశ్‌లో అన్న క్యాంటీన్‌ల భవనాలకు పసుపు రంగులు వేయడంపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. అన్న క్యాంటీన్లకు టీడీపీ రంగులు వేస్తున్నారంటూ ఏపీఎన్జీవో మాజీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు టీడీపీకి సంబంధించిన పసుపు రంగును వేయాలనే ఆలోచనలో ఉన్నట్లు ప్రస్తావించారు.

మిగత 2 లో



# రహదారుల విస్తరణకు బ్రేక్!

మీర్‌ఖాన్‌పేట నుంచి యాచారం మండల కేంద్రం వరకు నాలుగు లేన్ల రహదారి విస్తరించడానికి రూ.78 కోట్లతో పనులు చేయాలని అధికారులు గతంలో నిర్ణయించారు. మూడు కిలోమీటర్ల వరకు బీటీ రోడ్డును పూర్తిగా తొలగించి మట్టి రోడ్డు వేశారు. ఏడాది కాలంగా పనులు ముందుకు సాగడంలేదు. దాంతో అడుగడుగునా గోతులు ఏర్పడ్డాయి. ప్రయాణం నరకంగా మారింది. నజ్దిక్‌సింగారంలో రోడ్డు పక్కన ఉన్న ఇళ్లను కొన్ని కూల్చడానికి అధికారులు గతేడాది గుర్తులు పెట్టారు. ఇళ్లను కూల్చకుండా నజ్దిక్‌సింగారం, నందివనపర్తి గ్రామాలకు దూరంగా కొత్తగా రోడ్డు వేయడానికి గతంలో భూసేకరణ చేయడానికి అధికారులు పూనుకోగా.. ఎకరానికి రూ.35లక్షల పరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేయడంతో భూసేకరణ పనులు ఆగిపోయాయి. మొగ్గుళ్లవంపు శివారు నుంచి తిరుమలేషుని గుట్ట వరకు భూసేకరణ చేసి రోడ్డు వేయడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. కాగా, మొగ్గుళవంపు నుంచి యాచారం అంబేద్కర్ విగ్రహం వరకు నాలుగు లేన్ల రహదారి వేస్తారా అని స్థానికులు కలత చెందుతున్నారు. ఇదే జరిగితే కనీసం 30 ఇళ్లు కోల్పోవాల్సి వస్తుందని అక్కడి వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. మొగ్గుళ్లవంపు శివారు నుంచి నేరుగా తిరుమలేషుని గుట్ట వరకు మరో రోడ్డు వేయాలని అధికారులు నిర్ణయించినట్లు సమాచారం. అయితే, ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు సరైన సమాచారం ఇవ్వడం లేదు.

కొత్తగా రోడ్డు వేయడానికి యాచారం లేదా నందివనపర్తిలోని రైతులతో సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులు యోచిస్తున్నట్లు సమాచారం. మీర్‌ఖాన్‌పేట సమీపం నుంచి నజ్దిక్‌సింగారం వరకు మూడు కిలోమీటర్ల మేర రోడ్డు పూర్తిగా గుంత లు పడింది. మట్టి రోడ్డుపై అడుగడుగునా గుంతలుండడంతో ఆటో రెండు రోజులకోసారి రిపేర్‌కొస్తుంది. దాంతో మేం సంపాదించిన దానికంటే ఆటో మరమ్మతులకే ఖర్చు పెట్టాల్సి వస్తోంది. అధికారులు త్వరితగతిన రహదారిని బీటీ రోడ్డుగా మార్చి ఇబ్బందులు తొలగించాలి. మీర్‌ఖాన్‌పేట నుంచి నజ్దిక్‌సింగారం గ్రామాల మధ్య మూడు కిలోమీటర్ల మేర బీటీ రోడ్డును మట్టి రోడ్డుగా మార్చడంతో చాలా వరకు గుంతలు ఏర్పాడ్డాయి. దాం తో బస్సుల కమాన్ కట్టలు విరిగిపోతున్నా యి. టైర్లు తరచూ పాడవుతున్నాయి. అధికారులు రోడ్డును బాగు చేస్తే ఎలాంటి ఇబ్బందులుండవు. 15 నిమిషాల్లో మూడుకిలోమీటర్లు వెళ్లే బస్సుకు ఆ రోడ్డుపై గంట సమయం పడుతోం ది. దాంతో సకాలంలో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చలేకపోతున్నాం.

# ఐఏఎస్‌ల పిటిషన్‌ను డిస్మిస్ చేసిన తెలంగాణ హైకోర్టు

ఈ పిటిషన్ మీద విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు.. క్యాట్ ఆదేశాలను సమర్థించింది. డీవోపీటీ ఉత్తర్వుల ప్రకారం కేటాయించిన రాష్ట్రాల్లో రిపోర్టు చేయాలని స్పష్టం చేసింది. అనంతరం ఐఏఎస్ అధికారులు దాఖలు చేసిన పిటిషన్లను డిస్మిస్ చేసింది. లంచ్ మోషన్ పిటిషన్ విచారణ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రజాసేవ కోసమే ఐఏఎస్‌లు ఉన్నారన్న హైకోర్టు.. కేంద్రం ఎక్కడ అవకాశం కల్పిస్తే అక్కడకు వెళ్లాలని సూచించింది. ట్రిబ్యునల్ పిటిషన్ కొట్టేసిందని కోర్టులకు రావడం కరెక్ట్ కాదని పేర్కొంది. మరోవైపు క్యాట్‌లో నవంబర్ నాలుగో తేదీన విచారణ ఉందన్న ఐఏఎస్ అధికారుల తరుఫు న్యాయవాది.. ఈ పదిహేను రోజుల పాటు రిలీవ్ చేయవద్దని కోరారు. అయితే స్టే ఇస్తూ పోతే ఈ వ్యవహారం ఎప్పటికీ తేలదన్న హైకోర్టు.. క్యాట్‌లోనూ సీనియర్ అధికారులు ఉంటారని పేర్కొంది. ఇలాంటి వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటే సమస్య మరింత జఠిలం అవుతుందని హైకోర్టు అభిప్రాయపడింది. క్యాట్ ఆదేశాలను సమర్థిస్తూ ఐఏఎస్ అధికారుల పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఐఏఎస్ అధికారులు వెంటనే డీవోపీటీ కేటాయించిన రాష్ట్రాల్లో రిపోర్టు చేయాలని హైకోర్టు సూచించింది. బాధ్యతాయుతమైన అధికారులుగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందని అభిప్రాయపడింది. మరోవైపు డీవోపీటీ ఉత్తర్వుల ప్రకారం అక్టోబర్ 16 అంటే ఇవాళ సాయంత్రంలోగా వారంతా వారి సొంత రాష్ట్రాల్లో రిపోర్టు చేయాల్సి ఉంది. క్యాట్ సైతం ఇదే ఆదేశాలు ఇచ్చింది. అయితే క్యాట్ ఆదేశాలను సవాల్ చేస్తూ వీరంతా హైకోర్టును ఆశ్రయించగా.. అక్కడ కూడా ఊరట దక్కలేదు. క్యాట్ ఆదేశాలను సమర్థిస్తూ హైకోర్టు వీరి పిటిషన్ డిస్మిస్ చేసింది. తెలంగాణ హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఈ నలుగురు ఐఏఎస్‌లను (ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణీ ప్రసాద్, రొనాల్డ్ రోస్) కాసేపట్లో రిలీవ్ చేయనుంది.

ఆమ్రపాలి జీహెచ్ఎంసీ కమిషనర్‌గా కొనసాగుతుండగా.. మిగిలిన ముగ్గురు ఐఏఎస్‌లు మహిళా, శిశు సంక్షేమ శాఖ, టూరిజం, విద్యుత్ శాఖల ప్రధాన కార్యదర్శులుగా కొనసాగుతున్నారు. వీరి స్థానంలో తెలంగాణ ప్రభుత్వం కొత్త వారిని నియమించనుంది. జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఎవరికి అవకాశం దక్కుతుందని అధికార వర్గాల్లో చర్చ జరుగుతోంది.మరోవైపు ఏపీవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తూ ఉండటంతో ప్రభుత్వం కూడా అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత.. విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ నుంచి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. వాతావరణ పరిస్థితులు, వర్షాల తీవ్రతను అనుసరించి అధికారులకు సూచనలు చేస్తున్నారు. మరోవైపు వాయుగుండం రేపు తీరం దాటిన తరువాత ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉందని హోం మంత్రి చెప్పారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే పునరుద్ధరించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. గాలులతో వృక్షాలు నేలకూలితే.. తొలగించడానికి జేసీబీలను సైతం సిద్ధం చేసినట్లు చెప్పారు.

# చెన్నైని అతలాకుతలం చేస్తున్న వరదలు

300 ప్రాంతాలు నీట మునిగాయి. సబ్‌వేలల్లో 3 అడుగుల మేర నీరు చేరింది. కొంత మంది నడుము లోతు నీళ్లలో వెళ్తున్న ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చెన్నై వరదలు తమిళనాడు వాళ్లకే కాకుండా, హైదరాబాద్ వాళ్లకు డిస్కషన్ పాయింట్ అయ్యింది. హైడ్రా పై కొంత మంది పోస్టులు చేస్తున్నారు. చెన్నైలో మాదిరిగా హైదరాబాద్ వాసులు ఇబ్బంది పడకూడదంటే నాలాలు, మూసీ నది వెంట ఆక్రమణలు తొలగించాల్సిందేనని పోస్టులు పెడుతున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థిస్తూ కామెంట్లు చేస్తున్నారు.భారీ వర్షాలు కురిసినప్పుడల్లా చెన్నై నగరంలో చాలా నష్టం వాటిల్లుతోంది. దీనికి ప్రధాన కారణాల్లో ఒకటి 'సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం' అయితే, రెండో కారణం 'ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు'. చెన్నై నగరం మీదుగా ఒకప్పుడు మూడు నదులు ప్రవహించేవి. అవి.. కూవం, అడయార్, కొస్తలయార్ నదులు. కాలక్రమేనా ఈ 3 నదులు కాలుష్య కాసారంగా మారాయి. నాలాలు ఆక్రమణలకు గురై వరద నీరు వెళ్లిపోయేందుకు మార్గం కుంచించుకుపోయింది. కూవం నది అయితే పూర్తిగా డ్రైనేజీలా మారిపోయింది. చెన్నై నగరంలో నుంచి మూడు నదులు వెళ్తుంటే.. హైదరాబాద్ మీదుగా ఒకే ఒక్క నది 'మూసీ' ప్రవహిస్తోంది. మూసీ అంటే ఇప్పుడు మురికికూపంగా, కంపుకు ప్రతిరూపంగా కనిపిస్తుంది. కానీ, భాగ్యనగరానికి ఒకప్పుడు తాగునీరు అందించిందంటే.. ఇప్పటి తరం నమ్ముతుందా..? అలాంటి మూసీకి అలనాటి వైభవం తీసుకురావాలంటే ఎంత కష్టంతో కూడుకున్న పని. కనీసం.. ఈ ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలను ఇప్పటికైనా ఆపాల్సిన అవసరం లేదా..? మూసీ వెంట చాలా ప్రాంతాల్లో పేదలు, మధ్యతరగతి వారు ఎన్నో ఏళ్ల కిందటే ఇళ్లు నిర్మించుకున్నారు. మూసీ రివర్ బ్యాంకులో వందలాది ఇళ్లు ఉన్నాయి. అలాంటి వాళ్లందరినీ ఖాళీ చేయించి.. మూసీ నదిని శుద్ధి చేయాలని, వరదల నుంచి నగరాన్ని కాపాడాలని రేవంత్ రెడ్డి సర్కార్ భావిస్తోంది. మూసీ నది అభివృద్ధి కోసం మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది. జీహెచ్ఎంసీ పరిధిలో అక్రమ నిర్మాణాల కూల్చివేత, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ, విపత్తుల నిర్వహణ కోసం హైడ్రా వ్యవస్థను ఏర్పాటు చేసింది. అయితే, హైడ్రా కూల్చివేతలపై ప్రజల నుంచి తీవ్రమైన వ్యతిరేకత వస్తోంది. చెరువులు, ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మించిన కట్టడాలను కూల్చివేయడం పైనా మండిపడుతున్నారు. ఇదే సమయంలో హైడ్రాను సమర్థించే వాళ్లూ లేకపోలేదు. అయితే, పేదవాళ్లకు తగిన ప్రత్యామ్నాయం చూపించి, బఫర్ జోన్‌లలో ఉన్న నిర్మాణాలను కూల్చివేయాలని కోరుతున్నారు. అయితే, హైడ్రాతో ప్రభుత్వంపై వచ్చిన వ్యతిరేకతను తొలగించేందుకు కాంగ్రెస్‌కు చెందిన సునీల్ కనుగోలు చేస్తున్న నష్ట నివారణ చర్యలో ఇదొక భాగమని బీఆర్ఎస్ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికి చెన్నై వరదల నేపథ్యంలో 'హైడ్రా' మరోసారి చర్చనీయాంశంగా మారింది.

# కూకట్ పల్లిలో ఎకరం భూమి కొన్న వ్యాపారి

అయితే.. ఇక్కడ చాలా వరకు ఏపీతో పాటు మిగతా రాష్ట్రాల ప్రజలు, ఉద్యోగులే ఎక్కువగా నివాసం ఉండటం కూడా డిమాండ్‌కు కారణం. అలాంటి కూకట్‌పల్లి పరిసరాల్లోని ఓ ప్రాంతంలో స్థలం కొనాలనుకున్నాడు ఓ వ్యాపారి. అందుకోసం ఓ స్థలం కూడా చూశాడు. సగం వరకు డబ్బులు కూడా కట్టాడు. అప్పుడు.. సావు కబురు సల్లగా తెలిసింది. తాను కొనాలనుకున్న ఎకరం భూమి మొత్తం చెరువులోని ఎఫ్టీఎల్ పరిధిలోనే ఉందని తెలిసి కంగు తిన్నాడు. మణికొండకు చెందిన రంజిత్ కుమార్ (43) అనే వ్యాపారవేత్త కూకట్‌పల్లిలోని ఒక ఎకరం భూమిని విక్రయించారు. అయితే.. ప్రస్తుతం హైదరాబాద్‌లో చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు హైడ్రా అధికారులు చేపట్టిన మహోత్తర యజ్ఞంలో భాగంగా.. అధికారులు సర్వే చేస్తుండగా.. రంజిత్ కుమార్ కొనుగోలు చేసిన భూమి అంబర్‌చెరువు ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టీఎల్)లో ఉన్నట్టు గుర్తించారు. ఈ విషయం తెలిసి రంజిత్ కుమార్.. మొదట షాక్ అవ్వగా.. ఆ తర్వాత తేరుకుని సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తాను మోసపోయినట్టు.. తనకు జరిగిన మోసం గురించి వివరించాడు. 2021లో తాను స్థలం కొనాలని ప్రయత్నిస్తున్న సమయంలో.. కూకట్‌పల్లి పరిధిలోని బాగ్ అమీర్ గ్రామానికి చెందిన ఓ కుటుంబం తనను కలిశారని రంజిత్ కుమార్ తెలిపారు. తమకు బాగ్ అమీర్ గ్రామంలో 10 ఎకరాల 3 గుంటల భూమిని ఉందని తనతో చెప్పినట్టు వివరించాడు. దీంతో.. తాను ఓ ఎకరం భూమి కొనాలని నిర్ణయించుకుని వారితో చర్చలు జరపగా.. చివరికి 6 కోట్లకు ఎకరం భూమిని అమ్మేందుకు అంగీకరించినట్టు తెలిపారు. సేల్ అగ్రిమెంట్‌పై సంతకం చేసినప్పుడు మొదట రూ. 25 లక్షలు అడ్వాన్స్‌గా చెల్లించానని.. ఆ తర్వాత మార్చి 2022 నాటికి మొత్తం 2.9 కోట్లు చెల్లించానని రంజిత్ కుమార్ తెలిపారు. అయితే.. ఆ భూమిని రిజిస్ట్రేషన్ చేయమని కోరగా.. ఆ స్థలం అంబర్ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇదే విషయంపై వారిని అడిగితే.. భూసేకరణ పరిహారం, బదిలీ చేయదగిన అభివృద్ధి హక్కుల (%ణ=%) విక్రయం ద్వారా తన డబ్బును తిరిగి పొందవచ్చని మాయమాటలు చెప్పి తనను ఒప్పించారని రంజిత్ కుమార్ వివరించాడు. తనను మాయచేయటంతో.. తిరిగి పొందలేని జనరల్ పవర్ ఆఫ్ అటార్నీపై సంతకం చేసినట్టు చెప్పుకొచ్చాడు. తనకు స్థలం అమ్మిన వ్యక్తులు.. తనను తప్పుదోవ పట్టించి మోసం చేశారని రంజిత్ కుమార్ ఆరోపించారు. దీంతో.. రంజిత్ కుమార్ ఫిర్యాదు మేరకు.. మోసం, నేరపూరిత బెదిరింపు, నేరపూరిత నమ్మక ద్రోహం కింద కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. అభివృద్ధి ప్రయోజనాల కోసం భూమిని ప్రభుత్వం సేకరించే ప్రక్రియలో ఉందని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. అతను అంగీకరించిన మొత్తంలో ఎక్కువ భాగం చెల్లించిన తర్వాత మాత్రమే ఈ విషయం వెలుగులోకి వచ్చిందని పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# సిద్దిపేటలో ఔరా అనిపిస్తోన్న అక్కాచెల్లెళ్లు

సిద్దిపేట: జిల్లాకు చెందిన అక్కాచెల్లెళ్లు అద్భుతం చేశారు. ఒక్కరు కాదు, ఇద్దరు కాదు ఏకంగా నలుగురు అక్కాచెల్లెళ్లు వైద్యులుగా మారేందుకు సిద్ధమయ్యారు. సిద్దిపేట పట్టణం నర్సాపూర్‌కు చెందిన కొంక రామచంద్రం (శేఖర్), శారద దంపతులకు నలుగురు కుమార్తెలు ఉన్నారు. రామచంద్రానికి రాజు అనే సోదరుడు ఉండేవాడు. అయితే అతను 1992లో జరిగిన ఓ రోడ్డుప్రమాదంలో మృతిచెందారు. ఆ తర్వాత ఆయన తల్లి మల్లవ్వ గొంతు క్యాన్సర్‌తో మృతిచెందారు. దీంతో రామచంద్రం తీవ్ర మనోవేదనకు గురయ్యారు. తన ఇంట్లో ఒక్క డాక్టరైనా ఉండి ఉంటే తల్లి, సోదరుడిని కాపాడుకునే వాడిని కదా అనుకున్నారు. తన నలుగురు పిల్లల్లో ఒక్కరినైనా వైద్యురాలిని చేయాలని సంకల్పించారు. ఏళ్ల తరబడి భార్యభర్తలు ఇద్దరూ దర్జీలుగా పని చేస్తూ పిల్లలను బాగా చదివించారు. అయితే పెద్ద కుమార్తె మమత ఇటీవల ఎంబీబీఎస్ పూర్తిగా చేసింది. రెండో కుమార్తె మాధురి కరీంనగర్‌లోని చెల్మెడ ఆనందరావు మెడికల్ కళాశాలలో తుది సంవత్సరం చదువుతోంది. మరో ఇద్దరు పిల్లలు రోహిణి(అక్క), రోషిణి(కవలలు) సైతం తాజాగా ఎంబీబీఎస్ సీటు సాధించి ఔరా అనిపించారు. నీట్– 2024లో రోహిణికి 536 మార్కులు రాగా, రోషిణికి 587 మార్కులు వచ్చాయి. వీరిద్దరూ జగిత్యాల మెడికల్ కళాశాలలో సీటు సాధించారు. నీట్– 2023లోనే రోహిణికి సీటు వచ్చింది. అయితే రోషిణికి మాత్రం రాలేదు. దీంతో చెల్లి బాధపడుతుందని ఆమె కళాశాలలో చేరలేదు. ఇద్దరూ కలిసి ఈసారి అదరగొట్టారు. మంచి మార్కులు సాధించి ఒకే కళాశాలలో సీటు పొందారు. త్వరలో నలుగురూ డాక్టర్లు కాబోతుండడంతో తల్లిదండ్రులు, బంధువుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. అయితే తమను చదివించేందుకు తల్లిదండ్రులు చాలా కష్టపడుతున్నారని, వారి నమ్మకాని ఒమ్ము చేయబోమని అక్కాచెల్లెళ్లు చెప్తున్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా వారు మా ఇష్టాన్ని కాదనకుండా ఎంబీబీఎస్ చదవిస్తున్నారని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తమ ముగ్గురికీ పెద్ద అక్కనే రోల్ మోడల్ అంటున్నారు. అందరం కలిసి అమ్మానాన్న కల సాకారం చేస్తారని చెప్తున్నారు. పిల్లలు హైదరాబాద్‌లో చదవడంతో చాలా మంది అనేక రకాల మాటలు అనేవారని, వాటిని పట్టించుకోకుండా లక్ష్యం పెట్టుకుని ముందుకు సాగుతున్నట్లు రామచంద్రం దంపతులు అంటున్నారు. తమ పిల్లలను సరస్వతీ పుత్రులు అని పలువురు కొనియాడుతున్నారని, ఆ మాటలు వింటున్నప్పుడు తమ కష్టాన్ని మర్చిపోతున్నట్లు ఆనంద భాష్పాలు రాల్చారు. ఎన్ని ఒడుదుడుకులు ఎదురైనా వారిని డాక్టర్లగా నిలబెడతామని అంటున్నారు. ప్రస్తుతం జిల్లావ్యాప్తంగా ఈ కుటుంబం గురించే చర్చ జరుగుతోంది. పిల్లలు అంటే ఇలా ఉండాలని పలువురు తల్లిదండ్రులు అనుకుంటున్నారు.

# ఏపీలో భారీ వర్షాలు

నైరుతి బంగాళాఖాతంలో వాయుగుండం ప్రభావంతో ఏపీవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా రాయలసీమ , దక్షిణ కోస్తా జిల్లాలలో భారీ వర్షాలు పడుతున్నాయి. మరోవైపు వాయుగుండం రేపు తెల్లవారుజామున తీరం దాటే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేసింది. ప్రస్తుతం చెన్నైకి 190 కిలోమీటర్లు, పుదుచ్చేరికి 250 కి.మీ, నెల్లూరుకి 270 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీకృతమై ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. పశ్చిమ వాయువ్య దిశగా గంటకు 17 కిలోమీటర్ల వేగంతో వాయుగుండం కదులుతున్నట్లు వెల్లడించింది. ఇదే వేగంతో కదిలితే రేపు తెల్లవారుజామున చెన్నైకి దగ్గరగా పుదుచ్చేరి, నెల్లూరు మధ్య వాయుగుండం తీరం దాటే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. ఇక తీరం దాటిన అనంతరం వాయుగుండం క్రమంగా బలహీనపడనుందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. వాయుగుండం తీరం దాటనున్న క్రమంలో గురువారం దక్షిణ కోస్తా, రాయలసీమలో కొన్నిచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేసింది. మిగిలిన జిల్లాలలో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. మరోవైపు భారీ వర్షాల నేపథ్యంలో రేపు కూడా పలు జిల్లాలలో విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ హెచ్చరికలతో కొన్ని జిల్లాలలో స్కూళ్లకు కలెక్టర్లు సెలవు ప్రకటించారు. ప్రకాశం, చిత్తూరు, తిరుపతి, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో పాఠశాలలకు రేపు సెలవు ప్రకటించారు.

# ఏపీలో అన్న క్యాంటీన్ల భవనాలకు రంగు

రాజకీయంగా లబ్ధి పొందటానికి ప్రభుత్వ భవనాలకు పసుపు రంగు వేస్తున్నారని.. ప్రభుత్వ భవనాలకు పార్టీ రంగులు వేస్తున్నారని.. సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులకు ఇది విరుద్ధమని పిటిషన్‌లో పేర్కొన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో.. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాలకు బులుగు రంగు తొలగించాలని తీర్పు ఇచ్చిన విషయాన్ని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రంగులు తొలగించడానికి సమయం పట్టగా.. కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారని కోర్టుకు తెలిపారు. దీనిపై స్పందించిన హైకోర్టు.. రంగును బట్టి పార్టీని ఎలా డిసైడ్ చేస్తారని ప్రశ్నించింది. అన్న క్యాంటీన్‌కు ఇంతకుముందు ఏ రంగులు వేశారని ప్రశ్నించింది. అనంతరం ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను 6 వారాలకు వాయిదా వేసింది. గత వైఎస్సార్‌సీపీ హయాంలో కూడా ఈ రంగుల వివాదం నడిచింది. ఏపీలో గ్రామ, వార్డు సచివాలయాలతో పాటుగా మరికొన్ని భవనాలకు బులుగు రంగు వేయడంపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఏపీ హైకోర్టులో పిటిషన్‌లు దాఖల చేయగా.. సుధీర్ఘంగా విచారణ జరిగింది. చివరికి హైకోర్టు ప్రభుత్వ కార్యాలయాలకు ఉన్న బులుగు రంగును తొలగించాలని ఆదేశించింది. దీంతో ప్రభుత్వం వెంటనే రంగుల్ని తొలగించింది. ఈ రంగుల వ్యవహారం గత ఐదేళ్లలో పెద్ద వివాదమే అయ్యింది. ఏపీలో 2014-2019లో అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వ రాష్ట్రంలో అన్న క్యాంటీన్లను ప్రారంభించింది. అయితే 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం.. ఈ క్యాంటీన్లను మూసివేసింది.. ఐదేళ్ల పాటూ వాటిని అలాగే వదిలేశారు. అయితే జూన్‌లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించడంపై ఫోకస్ పెట్టింది. ముందుగా రాష్ట్రవ్యాప్తంగా గతంలో ఉన్న అన్న క్యాంటీన్ల మరమ్మత్తుల పనులు చేపట్టింది.. ఆ తర్వాత వాటిని రాష్ట్రవ్యాప్తంగా రెండు విడతల్లో ప్రారంభించారు. అయితే 2014-2019 మధ్య అన్న క్యాంటీన్‌లు ఏర్పాటు చేసిన సమయంలో పసుపు రంగును వేశారు. మూడు నెలల క్రితం ప్రారంభమైన సమయంలో కూడా అన్న క్యాంటీన్‌లకు పసుపు రంగులు వేశారు. దీంతో ఈ రంగుల అంశం మరోసారి తెరపైకి వచ్చింది. మరి అన్న క్యాంటీన్‌లకు పసుపు రంగులపై ఏపీ హైకోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుంది.. ఏపీ ప్రభుత్వం ఎలాంటి వాదనలు వినిపిస్తుంది అన్నది ఆసక్తికరంగా మారింది.

# రైతును రాజు చేయాలన్నదదే ప్రభుత్వ ధ్యేయం



- వ్యవసాయ రంగంలో మార్పుల కోసం అనేక సంస్కరణలు.
- సన్నధాన్యం రైతుల ప్రోత్సాహానికి క్వింటాలకు రూ.500 బోనస్.
- శివ్వంపేట లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మంత్రి .
- జిల్లాలో 211 దాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు.
- 10,000 మెటిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా.
- సూపర్ ఫైన్ వెరైటీకి క్వింటాలుకు రూ. 23 20.
- సన్నధాన్యానికి రూ, 500 అదనపు బోనస్.
- కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి.

చౌటకూర్ //వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి అక్టోబర్ 16 రైతును రాజు చేయాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతు సంక్షేమం కోసం అనేక పథకాలను చేపట్టిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా శివ్వంపేట లో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో సన్న రకం దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కోసం మొత్తం 211 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కామన్ వెరైటీ ధాన్యానికి క్వింటాలుకు రూ.2300, సూపర్ ఫైన్ వెరైటీకి క్వింటాలుకు రూ. 2320 రూపాయలు చెల్లించనున్నట్లు తెలిపారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు అదనంగా రూ.500 బోనస్ ను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం సన్నధాన్యానికి ప్రోత్సహించడం కోసం బోనస్ గా క్వింటాల్ కు 500 రూపాయలు అందజేస్తుందన్నారు. దీంతో రైతులు అధిక దిగుబడును సాధించడానికి ఉత్సాహంగా పంటలు చేస్తారన్నారు. కొనుగోలు కేంద్రాలకు దాన్యం తీసుకువచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు పంపిన దాన్యమును వెంటనే అన్లోడింగ్ చేసేలా అవసరమైన ఆమాలీలను నియమించుకోవాలని మిల్లర్లకు సూచించారు. ట్రాన్స్పోర్ట్ సమస్యలు తలెత్తకుండా అన్ని కేంద్రాలలో తగిన ఏర్పాట్లు చేయాలని తేమ చూసే మిషన్ కేంద్రాలలో అందుబాటులో ఉంచాలని గోనె సంచులు అమల్లో కొరత లేకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రాగానే రైతు సంక్షేమం కోసం 2 లక్షల రుణమాఫీని ప్రతిష్టాత్మకంగా చేపట్టి విజయవంతంగా అమలు చేసిందన్నారు. రైతు సంక్షేమం కోసం వ్యవసాయ విధానాలలో అనేక మార్పులు తీసుకొచ్చిందన్నారు.%ఎ% రైతులకు మద్దతు ధర అందించడం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధి కి ప్రత్యేక కృషి : దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి. లిపుల్కల్ మండలం బస్వాపూర్ లో రూ.125 కోట్లతో సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన. అందోల్ నియోజకవర్గంలో విద్యా వైద్య రంగాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. బుధవారం పుల్కల్ మండలం బస్వాపూర్ లో దాదాపు 125 కోట్లతో 33 ఎకరాలలో నిర్మించనున్న సమీకృత గురుకుల పాఠశాల భవనాల నిర్మాణానికి జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్, టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అందోల్ ప్రాంతం విద్య వైద్య రంగాలలో అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాజకీయాల లో గెలుపు ఓటములు సహజమని గతంలో సమైక్య రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో నియోజకవర్గంలో మూడు పాలిటెక్నిక్ కళాశాలలు, సుల్తాన్పూర్ జేఎన్టీయూ కళాశాల, టెక్మల్, అలాదుర్గ రేగోడు మండలాలలో మోడల్ పాఠశాలలు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ ప్రాంతం విద్య వైద్య రంగాలలో వెనుకబడి ఉండడంతో విద్యా వైద్య రంగాల అభివృద్ధి ద్వారా నిరుపేద ప్రజల జీవితాలలో మార్పు కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇక్కడి విద్యార్థులు ఇక్కడే ఉన్నత విద్యాభ్యాసం పొందేలా అవసరమైన అన్ని రకాల కళాశాలలు, పాఠశాలలు నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పుల్కల్ మండలం బస్వాపూర్ లో రూ .125 కోట్లతో నిర్మించనున్న సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణం వల్ల ఈ ప్రాంతంలో విద్యారంగంలో ఎన్నో రకాల మార్పులు వస్తాయన్నారు. ఇక్కడి విద్యాసంస్థలలో ఇక్కడి విద్యార్థులు ప్రవేశం పొందేలా స్థానిక ప్రజలు చొరవ చూపి ప్రభుత్వం కల్పిస్తున్న విద్య వైద్య సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థులకు విద్యతో పాటు సంస్కారం నేర్పేలా అనేక ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు అన్ని రంగాలలో రాణించడానికి అవసరమైన వివిధ రకాల నైపుణ్యాలలో శిక్షణ కార్యక్రమాలు సైతం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.వైద్యరంగం అభివృద్ధి కోసం వట్పల్లిలో రూ. 30 కోట్లతో 30 పడకల ఆసుపత్రి, జోగిపేటలో 150 పడకల ఆసుపత్రి మంజూరు చేసినట్లు తెలిపారు త్వరలో నిర్మాణం పనులు ప్రారంభించినట్లు తెలిపారు. రానున్న 15 రోజుల్లో సుమారు 168 కోట్ల రూ " లతో సింగూర్ పంట కాలువలకు సిమెంట్ లైనింగ్ పనులు ప్రారంభించనున్నట్లు మంత్రి దామోదర్ తెలిపారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్ మాట్లాడుతూ విద్యారంగా అభివృద్ధి కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంటర్నేషనల్ స్థాయి మోడల్ పాఠశాలలలను సమీకృత గురుకుల పాఠశాలలుగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి సౌకర్యాలు కల్పించాలి .

వాసు తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు) జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవనంలో సిపిఎం మెదక్ ఏరియా కమిటీ సమావే సిహెచ్ లచ్చ గౌడు గారి అ ధ్యక్షతన జరిగింది . ఈ ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ మల్లేశం ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ.జిల్లాలో వరి పంట కోతకు వచ్చినందున రైతులందరూ కోత లు ప్రారంభించారు . ధాన్యం ప్రభుత్వ అధికారుల లెక్కల ప్రకారం నాలుగు లక్షల టన్నుల ధాన్యం వస్తుందని అంజనా వేశారు . ధాన్యం వచ్చే అంచనా ప్రకారం గోన సంచులు. కొనుగోలు కేంద్రాల వద్ద పొల్లు మిషన్లు . టాపర్లు టెంటు. మంచినీళ్లు అమాలి కార్మికులను అందుబాటులో ఉంచాలని కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. గతంలో జిల్లాలో గోనెసంచుల సమస్య లారీల ట్రాన్స్పోర్ట్ సమస్య వచ్చిందని గుర్తు చేశారు కొనుగోలు. కేంద్రాల్లో టాపర్లు లేక రైతులు వర్షం కురిసినప్పుడు ఇబ్బందులకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు . కొనుగోలు కేంద్రాలలో చివరి సమయంలో వడ్లను ట్రాన్స్పోర్టు చేయకుండా ఆపారని అన్నారు సిపిఎం నాయకుల చొరవతో రేగోడు పాపన్నపేట వెల్దుర్తి మండలాల్లో ట్రాన్స్పోర్ట్ సమస్య పై ఆందోళన చేశామని అన్నారు . కావున ఈ సంవత్సరం అట్లాంటి సమస్య రాకుండా అధికారులు కృషి చేయాలని అన్నారు . వడ్లు ఆరబెట్టడానికి యంత్రం వచ్చింది కాబట్టి జిల్లాలో ప్రతి కొనుగోలు కేంద్రానికి ఆరబెట్ట యంత్రాన్ని సప్లై చేయాలని డిమాండ చేశారు . ఈ సమావేశంలో మెదక్ ఏరియా కమిటీ కార్యదర్శి జిల్లా కేంద్రంలోని మార్కెట్ పరిధిలో నిర్మించిన భవనాన్ని వాడకంలోకి తీసుకురావాలని. సమీకృత మార్కెట్ యార్డ్ పనులు నత్తనక్కన నడుస్తున్నాయని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమీకృత మార్కెట్ భవనం పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో నాయకులు పి దేవయ్య అజయ్ కుమార్ నాయకురాలు నాగమణి బాల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు




## తెలంగాణ రాష్ట్రంలో 8 వేల కోట్ల పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి.

- తక్షణమే స్కాలర్షిప్ల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి.
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్ .



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు) గత పది సంవత్సరాల నుంచి స్కాలర్షిప్లు ఫీజు ఎంబర్స్మెంట్లు విడుదల చేయకపోవడం తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికి కూడా మొండి వైఖరి వహిస్తుంది. గత పది ఏళ్లలో 8000 కోట్ల పైగా స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్మెంట్లు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు అనేక అవస్థలు గురవుతున్నారు ఒకవైపు డిగ్రీ కాలేజీలు అడ్మిషన్ ఫీజు అంటూ ఎగ్జామ్ ఫీజు అంటూ అనేక రూపాలలో విద్యార్థుల నుంచి దోచుకుంటున్నారు అయినప్పటికీ కూడా స్కాలర్షిప్లు అప్లై చేయాలని చెప్పేసి డిగ్రీ కాలేజీలలో కూడా అప్లై చేసినప్పటికీ రాకపోవడం.అదేవిధంగా ఇంటర్ కళాశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులు కూడా స్కాలర్షిప్ అప్లై చేసిన తప్ప ఎక్కడ కూడా విద్యార్థులకు చెందినటువంటిది లేదు గత 8 ఏళ్లగా విద్యార్థులపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికి కూడా మొండివైఖరి వహిస్తున్నది. ప్రైవేట్ కళాశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులు ఫీజులు కడుతున్నారు తప్ప ఎక్కడ కూడా ఫీజు రియంబర్స్మెంట్ అని స్కాలర్షిప్ల రాలేదు అలాగే విద్యార్థులు కాలేజీ చదివి అయిపోయిన తర్వాత సర్టిఫికెట్ల కోసం కళాశాలకు వెళ్ళినప్పుడు కాలేజీ ఫీజు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకోవాలని చెప్పేసి ప్రైవేట్ సంస్థలు కూడా విద్యార్థులపై మొండివైఖరి చూపిస్తున్నాయి ఈ మొండవైఖరి విద్యార్థుల పట్ల ఒత్తిడిని చూపించడం వల్ల విద్యార్థులు నష్టపోతున్నారు వెంటనే తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఏవైతే ఫీజు డిసెంబర్ పెండింగ్ బకాయిలు ఉన్నాయో వాటిని తక్షణమే విడుదల చేయాలి తెలంగాణ రాష్ట్రంలో విద్యను ఉచితం చేయాలని ఎస్ఎఫ్ఐ ఎన్నో పోరాటాలు చేసిన కూడా ఎక్కడ కూడా విద్యను ఉచితం చేయట్లేదు అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రాజెక్టులు రివర్లు అంటూ ఏవేవో లక్షల కోట్లు ఖర్చు పెడుతున్నారు తప్ప విద్యార్థులకు పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ మాత్రం చెల్లించడం లేదు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అధికారంలో వచ్చి పది నెలల కాలం అవుతున్నప్పటికీ కూడా విద్యార్థులకు ఏ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ కూడా ఇవ్వలేదు అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో స్పష్టంగా విద్యార్థులకు స్కాలర్షిప్లు ఫీజ రియంబర్స్మెంట్ బకాయి లేకుండా చెల్లిస్తామని చెప్పేసి స్పష్టంగా చెప్పినప్పటికీ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా మొండి వైఖరి చూపిస్తున్నది ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మెదక్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నది.

## సంగారెడ్డి జిల్లా సదాశివపేట హనుమాన్ దేవాలయంపై దాడి చేసిన వారిని శిక్షించాలని వినతి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిది సంగారెడ్డి జిల్లా సదాశిపేట పట్టణంలోని ప్రభు మందిర్ హనుమాన్ దేవాలయంలో వినాయక విగ్రహాన్ని ధ్వంసం చేసిన గుర్తుతెలియని దుండగులను కఠినంగా శిక్షించాలని బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి తెలిపారు. ఆమె మాట్లాడుతూ ఇలాంటి దుర్ఘటనలకు పాల్పడినటువంటి దుండగులను కఠినంగా శిక్షించాలని ఆమె సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేస్ కి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఇలాంటి దేశద్రోహులను ఎక్కడ ఉన్న పట్టుకుని కఠినంగా శిక్షించాలని రాష్ట్రంలో అక్కడక్కడ చాలా చోట్ల గుళ్ళపై దాడులు జరుగుతున్నాయని ఇలాంటి దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని గోదావరి అంజిరెడ్డి తెలిపారు. అలాగే దుండగులను గుర్తించి వారిపై కఠినమైన చర్యలు తీసుకొని లేని పక్షంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని ఆమె హెచ్చరించారు.

## అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ

గుమ్మడిదల: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.బుధవారం గుమ్మడిదల మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 56 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల ద్వారా మంజూరైన 56 లక్షల రూపాయల విలువైన చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పూర్తి పారదర్శకతతో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభం కాబోతుందని తెలిపారు.ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, సురభి నాగేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పుట్ట నర్సింగా రావు, యువనేత నరేందర్ రెడ్డి, తహసిల్దార్, రెవెన్యూ అధికారులు,తదితరులు పాల్గొన్నారు..



## గీతంలో సైబర్ సెక్యూరిటీ వారోత్సవం

పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని సీఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి 24 వరకు "సైబర్ సెక్యూ రిటీ వారోత్సవం -2024'ను బెంగళూరులోని వేమన ఇన్-స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సహకారంతో నిర్వహించనున్నారు. బెంగళూరులోని సైబర్ సెక్యూరిటీ ఎస్టీసీ, ఐ ట్రిపుల్ ఈ కంప్యూటర్ సొసైటీల సౌజన్యంతో, వేగంగా అభివృద్ధి చెందుతున్న సైబర్ సెక్యూరిటీ రంగంలో విద్యార్థుల జ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యంగా నిర్దేశించుకున్నట్టు కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ నిరంజన్ అప్పస్వామి బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. అక్టోబర్ 21న ప్రారంభోత్స వేడుకతో ఆరంభమవుతుందని, ఆ తరువాత హైదరాబాద్-లోని హిటాచీ ఇండియాకు చెందిన విశాల్ కల్లా 'సైబర్ భద్రతా చర్యలు: డిజిటల్ యుగం కోసం పరిశ్రమ అంతర్దృష్టులు, పరిష్కారాలు' అనే అంశంపై స్ఫూర్తిదాయక కీలకోపన్యాసం చేస్తారని తెలిపారు. అదే సమయంలో, గురురాజ్ దేశ్- పాండే వేమన ఇన్-స్టిట్యూట్లో 'చిన్న బగ్-ల నుంచి ప్రధాన ఉల్లంఘనల వరకు: సైబర్ దాడి కథనాలు' అనే అంశంపై ప్రసంగించి, వాస్తవ ప్రపంచ సైబర్ సెక్యూరిటీ సవాళ్లపై లోతైన అవగాహనను కల్పిస్తారన్నారు. అదే రోజు మధ్యాహ్నం 'బిగ్ సైబర్ ఇన్ఫర్మేటిక్స్'పై ఫోరెన్సిక్ కార్యశాలను ప్రొఫెసర్ ఎస్. దిలీప్ నిర్వహిస్తారని డాక్టర్ నిరంజన్ తెలియజేశారు. అక్టోబర్ 22న, "సెక్యూర్ ఐడియాథాన్' పేరిట పోటీలు నిర్వహించి, విజేతలకు నగదు పురస్కారాలను అందజేస్తారని, దీనికి ఎటువంటి రుసుము లేదని, అయితే పేర్ల నమోదు తప్పనిసరని అన్నారు. ఇక ఈ వారోత్సవాలకే తలమానికం లాంటి "సెక్యూర్ హాక్' పేరిట 24 గంటల హ్యాకథాన్ అక్టోబర్ 23న ఉదయం 10 గంటలకు ప్రారంభమై, మరునాడు రాత్రి 12 గంటలకు ముగుస్తుందని తెలిపారు. విజేతలకు ఆకర్షణీయమైన నగదు పురస్కారాలుంటాయని, ఐ ట్రిపుల్ ఈ జట్లకు నామమాత్రపు (రూ.70) రుసుము, ఇతరులు రూ.100 చెల్లించి తమ జట్ల పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.సైబర్ భద్రత యొక్క సంక్లిష్టతలపై అవగాహన ఏర్పరచడానికి, తరువాతి తరం సైబర్ సెక్యూరిటీ నిపుణులను ప్రేరేపించడానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలను విద్యార్థులకు సమకూర్చడం లక్ష్యంగా దీనిని నిర్వహిస్తున్నట్టు డాక్టర్ నిరంజన్ వివరించారు. ఆసక్తి కలవారు తమ పేర్లు నమోదు ఇతర వివరాలకు **https://linktr.ee/homepage.cyberweek** లింక్-ను సందర్శించాలని, లేదా 8123033210ను సంప్రదించాలని సూచించారు..



## ఘనంగా శతాధిక వృద్ధురాలి జన్మదిన వేడుకలు



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: జిన్నారం మండల కేంద్రానికి చెందిన చాలక్ లక్ష్మీబాయి తల్లి శాంతాబాయి 100వ జన్మదిన వేడుకలను మంగళవారం రాత్రి కూతురి ఇంట్లో ఘనంగా జరుపుకున్నారు. శాంతాబాయి ఆరోగ్యంగా జీవిస్తూ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఆమె నాలుగో తరం ముని మనుమలు బిడ్డలతో కలిసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. శాంతాబాయికి నలుగురు కొడుకులు, ముగ్గురు కూతుళ్లు, కోడళ్ళు, అల్లుళ్ళు, ముని మనుమలు కలిపి కుటుంబ సభ్యులు మొత్తం 70 మంది ఉన్నారు. సంపూర్ణ ఆరోగ్యంతో శతాధిక వృద్ధురాలిగా ఆమె జన్మదినాన్ని జరుపుకోవడం విశేషం.

## ట్రాఫిక్ టస్క్ ఫోర్స్ మోటార్ బైక్ లను ప్రారంభించిన మంత్రి దామోదర రాజనర్సింహ.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా నూతనంగా ఏర్పాటుచేసిన ట్రాఫిక్ టాస్క్ ఫోర్స్ మోటార్ బైక్లను ట్రాఫిక్ పోలీసులకు రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో భాగంగా నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ టాస్క్ ఫోర్స్ మోటార్ బైక్లను ట్రాఫిక్ పోలీసులకు అందజేశారు. అనంతరం మోటార్ బైక్ లను పచ్చజెండా ఊపి ప్రారంభించారు. సంగారెడ్డి పట్టణంతో పాటు జయరాబాద్, నారాయణఖేడ్ లాంటి ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ జరిగేలా ఈ టాస్క్ ఫోర్స్ మోటార్ బైక్లను ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శేఖర్, టీజీ ఐసీసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, మరియు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, జిల్లా ఎస్పీ రూపేష్ స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పిడిఎస్ ఆధ్వర్యంలో ధర్నా.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... సంగారెడ్డిలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పిడిఎస్యు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పోలీసులు నాయకులను అదుపులోకి తీసుకున్నారు. జిల్లా కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ, కళాశాల విద్యార్థులకు ఇప్పటివరకు ఉపకార వేతనాలు ఇవ్వడం లేదని విమర్శించారు. విద్యార్థులను విద్యారంగాన్ని అనుగదొక్కడం ఈ పార్టీలకు అలవాటైందని ఆయన భీమ వ్యక్తం చేశారు. ఏ పార్టీలు వచ్చినా విద్యారంగంపై ప్రేమ చూపడం లేదని విద్యార్థుల పట్ల ఎలాంటి పరిష్కారాలు తీసుకోవడంలేదని శరణ్య వేతనాలు శరీరమే భోజన వసతులు హాస్టలను పట్టించుకోవడంలేదని కళాశాలలో అలాగే, మరియు స్కూల్లో విద్యారంగం కూడా ఎంతవరకు దిగజారింది అంటే చెప్పలేమని ఆయన విమర్శించారు. ప్రభుత్వ విధానాలు విద్యారంగంపై వైద్య రంగంపై మక్కువ చూపాలని విద్యార్థులు తెలిపారు. ఇలాంటి పోలీసులు అరెస్టులతో విద్యార్థుల సమస్యలను ఆపలేరని విమర్శించారు. విద్యార్థుల ఉద్యమాన్ని ఆపలేరని విద్యార్థులు పాల్గొనేందుకు ముందుకు సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు.



## రామగుండంలో జనహృదయనేత రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ రామరాజ్య పాలన,జిల్లా అధికార ప్రతినిధి బెంద్రం రాజిరెడ్డి.

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి రాజు:రామగుండం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న మన అందరి అభిమాన నాయకుడు జనహృదయనేత రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ గారిని ప్రజలందరూ కూడా రామగుండం లో పాలన అంటే అది శ్రీరాముని పాలనని చెప్పుకుంటున్నటువంటి తరణం, ఈరోజు లలో సమ్మక్క జాతర కావచ్చు,శ్రీరామ నవమి ఉత్సవాలు కావచ్చు, గణేష్ ఉత్సవాలు కావచ్చు, దసరా పండుగ కావచ్చు,అనేక ప్రజలు జరుపుకునేటువంటి పండుగలు నేడు అంగరంగ వైభవంగా జరుగుతున్నటువంటి సందర్భం ఇవాళ రామగుండం ప్రజల్లో సర్వత్ర సంతోషం వ్యక్తం చేస్తున్నటువంటి ప్రజలు రామగుండంలో నేడు అసలైన ప్రజాపాలన జరుగుతుందని ఆనందోత్సవాలతో సంతోషపడుతున్నటువంటి తరుణం. రామగుండానికి రాముడు వచ్చాడని ప్రజలు చెప్పుకుంటున్నారు. ఇవాళ అభివృద్ధి విషయంలో కూడా సుమారు 400 కోట్లతోని రామ గుండాన్ని అభివృద్ధి చేస్తున్నటువంటి మెగాపట్ల పవర్ ప్రాజెక్టులను తీసుకొచ్చినటువంటి ఘనత మన యొక్క ఎమ్మెల్యే రాజా ఠాగూర్ మఖాన్ సింగ్ గారిది. పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నటువంటి ఎమ్మెల్యే గారి పాలన జయహో అని చెప్పేసి ప్రజలు తెలియజేస్తున్నారు. ఇక్కడ మెడికల్ కాలేజీ విషయంలో కావచ్చు మున్సిపల్ అభివృద్ధి పనుల విషయంలో కావచ్చు ఇలా ఎలాంటి లంచాలకు తావు లేకుండా పాలన సాగిస్తున్నారని ప్రజలు మెచ్చుకుంటున్నటువంటి తరుణం, అని జిల్లా అధికార ప్రతినిధి బెంద్రం రాజిరెడ్డి గారు ఒక ప్రకటన తెలియజేశారు.



## సంగారెడ్డి జిల్లా ఫసల్వాది గ్రామంలో ఎన్ ఎస్ ఎస్ శిబిరం ప్రారంభం.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.... రాజేంద్రనగర్ ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు సంగారెడ్డి మండలం పసల్వాది గ్రామంలో ఎన్ ఎస్ ఎస్ శిబిరాన్ని బుధవారం ప్రారంభించారు. మాజీ డిసిసిబి ఉమ్మడి జిల్లా వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు విద్యార్థులు చేయడం అభినందనీయమని ఆయన తెలిపారు రాజేంద్రనగర్ ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విషయాల విద్యాలయం ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని పసల్వాది గ్రామంలో నిర్వహించారు ఇలాంటివారు మా గ్రామానికి వచ్చి ప్రశంసలు పొంది వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటి అభినందన కార్యక్రమాన్ని చేసినందుకు అభినందిస్తున్నామని చైర్మన్ మాణిక్యం తెలిపారు. ఎన్ ఎస్ ఎస్ పేరుతో విద్యార్థులు గ్రామంలో సేవ చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమని ఉమ్మడి డిసిసిబి జిల్లా వైస్ చైర్మన్ మాణిక్యం అన్నారు రాజేంద్రనగర్ ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని బుధవారం పసల్వాదిలో విద్యార్థులు గ్రామంలో తిరిగి మొక్కలు నాటి ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ సత్యనారాయణ, పాల్గొన్నారు.




## కనుల పండుగగా సాగిన జిల్లా స్థాయి పోటీలు

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు) బుధవారం మెదక్ జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీలను డీఈవో రాధా కిషన్ మెదక్ పట్టణం లోని వెలుగు పాఠశాల లో ప్రారంభించారు. పోటీలలో భాగంగా సంప్రదాయ నృత్యం , జానపద నృత్యం ,చిత్ర లేఖనం , వాయిద్యాల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి మాట్లాడుతూ చదువు తో పాటు వివిధ రకాల కళలో ఆసక్తిని కలిగి ఉండాలని ,కళలు సృజనాత్మక ను పెంచుతాయని ,మనలోని కళను చాటేందుకు కళా ఉత్సవ్ మంచి వేదికని అన్నారు. విద్యార్థులు జిల్లా స్థాయి లో ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి లో , జాతీయ స్థాయి లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నీలకంఠం ,న్యాయ నిర్ణేతల కమిటీ కన్వీనర్ రామేశ్వర ప్రసాద్ ,ఉపాధ్యాయులు నర్సింగరావు, అంజాగౌడ్ ,మాధవ రెడ్డి , ప్రవీణ్ , వంశీ , శశిధర్ గౌడ్, గోపాల్, లక్ష్మీ ప్రసన్న , శ్రీకాంత్ పాల్గొన్నారు.




## సదాశివపేట కొత్తచెరువులో గుర్తుతెలియని మృతదేహం

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో 16.10.2024 నాడమధ్యాహ్నం 2 గంటల సమయంలో సదాశివపేట శివారులో ఉన్నటువంటి కొత్తచెరువు ఆలుగుకు కొంచెం దూరంలో చెరువులో నీటి యందు 25-30 సంవత్సరముల మధ్య వయస్సు గల మగ మృతదేహం కలదని, మృతుడి జేబులలో చేపలు పట్టడం కోసం ఉపయోగించే ధర్మకోల్ ముక్కలు ఉండడం వల్ల చెరువులోకి చేపలు పట్టడం కోసం వెళ్లిన సందర్భంలో ప్రమాదవశాత్తు నీటిలోకి జారిపోయి వలలో చిక్కుకోవడం వల్ల మరణించి నట్లుగా పైకి ఆగిపిస్తున్నది అని , మృతుడు అందాజా గత పది రోజుల క్రితమే చెరువు నీటిలో పడినట్లుగా ఉన్నదని, ముఖము చేపలు తినడం వల్ల చర్మం ఊడిపోయి ఉన్నదని, నలుపు రంగు ప్యాంటు, తెలుపు నలుపు ఆకుపచ్చ రంగులు గల సెక్స్ ఫుల్ షర్టు, ఫిర్యాదు రాగా ఎం. మహేష్ గౌడ్ సదాశివపేట ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినది



## ఆహార భద్రత మన అందరి లక్ష్యం కావాలి

**– తారా ప్రభుత్వ కళాశాల**



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట జీవశాస్త్ర విభాగము, హెూప్, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ప్రపంచ ఆహార దినోత్సవాన్ని జరుపు కోవడం జరిగిందని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్ తెలిపినారు. ఈ భూమిపై జీవించే ప్రతి జీవరాశికి ఆహారము అనేది ప్రధానమైనది. ప్రధానంగా మానవుడు ఆహారము లేకుండా తన జీవనాన్ని గడపడం అనేది ఊహించడం సాధ్యం కాదు. మరి అటువంటి ఆహారాన్ని అందించే రైతుకి మనం ఇచ్చే ప్రాధాన్యత చాలా తక్కువ. భవిష్యత్తులో ప్రపంచ దేశాలకు ఏదైనా ఆపద వస్తుంది అంటే అది ఆహార సమస్యనే, ఈ ఆహార సమస్యను అధిగమించడానికి ప్రతి దేశము ఆహార భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపినారు. మానవుడు ఆధునిక పోకడలతో ప్రకృతిలోని ప్రతి అంశాన్ని కలుషితం చేసి, ఆహారము కూడా కలుషితం కావడానికి కారణం అవుతున్నాడు. మనము తీసుకునే ఆహారము ప్రకృతి నుంచి రావాలి. అటువంటి ప్రకృతి వినాశనానికి మనం పాటుపడితే మనము ఆహారము లేక భవిష్యత్తు తరాలు ఇబ్బందులకు లోనయ్యే పరిస్థితులు ఎదురవుతాయి. అత్యాశతో అనేక రసాయనాలను వాడి పంటలను కలుషితం చేయడం వల్ల మానవుడు అనేక వ్యాధులకు లోనవుతున్నాడు. కాబట్టి మనము ప్రకృతి వ్యవసాయానికి, సేంద్రీయ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా ఆహార భద్రతకు కృషి చేయాలని తెలిపినారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి దేశము వ్యవసాయానికి ప్రాధాన్యతను ఇస్తే ఆ దేశము ప్రపంచంలోనే ఉన్నతమైన దేశంగా వెలువందుతుందని, భవిష్యత్తు తరాల ఆహారానికి ఎటువంటి కొర తలు ఉండవని, కావున ప్రకృతితో మమేకమైన ఆహార ఉత్పత్తులను మనము ప్రోత్సహిస్తే మనలాంటి అత్యధిక జనాభా కలిగిన దేశానికి ఆహార సమస్య ఉండదని, రైతుకి ప్రభుత్వాలు తోడ్పాటును అందిస్తే వస్తు ఉత్పత్తి పెరగడానికి అవకాశం ఉందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు, జీవశాస్త్ర విభాగము అధ్యాపకులు, ఇతర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తా దామోదర రాజనర్సింహ



వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ రవికుమార్ పుల్కల్ మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తీరుతానని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు బుధవారం నాడు మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామ శివారులో ఉన్న ఇరిగేషన్. మైనింగ్ శాఖలకు చెందిన సర్వే నంబర్417 లో 33 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించి అట్టి భూమిలో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అంతర్జాతీయ స్థాయిలోనే ప్రథమంగా ఇక్కడ రెసిడెన్షియల్ పాఠశాల కళాశాలను రూ.125 కోట్లతో యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల కళాశాల నూతన భవన నిర్మాణానికి ఆయన ప్రత్యేకంగా హాజరై భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తమ పార్టీ పనిచేస్తుందని ఆయన అన్నారు విద్యా వైద్యం కోసం తమ మండల ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా స్వంత మండలంలోనే విద్య వైద్యాన్ని ఇక్కడే పొందే విధంగా తమకు ఎన్ని కష్టాలు వచ్చినా ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆయన అన్నారు అంతేకాకుండా ఇట్టి పాఠశాల భవనం వెంటనే ప్రారంభించి రెండు సంవత్సరాల కాలంలో పూర్తిచేసి ఇక్కడి విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామని వారు అన్నారు అంతేకాకుండా అతి త్వరలో సింగూరు ఎడమ కాలువకు సీసీ నిర్మాణం కోసం రూ .165 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని అట్టి పనులను పది రోజుల్లో మొదలు పెడతామని ఆయన అన్నారు కావున పుల్కల్ మండలాన్ని అభివృద్ధిలో ఉమ్మడి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలుపుతామన్నారు ఇంతే కాకుండా బస్వాపూర్ చౌరస్తాలో నిర్మించబడిన సబ్ స్టేషన్ మరియు పాల కేంద్రాన్ని మరియు ఆదర్శ పాఠశాల తమ ప్రభుత్వం హాయంలోనే నిర్మించడం జరిగిందని మంత్రి అన్నారు ఇక ముందు కూడా ఏడవల కోసం సింగూరు ప్రాజెక్టు వద్ద ఇతర ప్రాంతాల నుండి వచ్చే పర్యాటకుల కోసం ఎక్కడ లేని విధంగా అన్ని ఉండే విధంగా ప్రాజెక్టు వద్ద భారీ పర్యాటక కేంద్రాన్ని నిర్మిస్తామని వారు అన్నారు పుల్కల్ మండలం అంటే ఇక్కడ పెద్ద మేధావులే ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు ఎవరు ఎన్ని కుట్రలు చేసినా నేను ఏమి చేయాలో ఏమి చేయకూడదు నాకు తెలుసు అని ఆయన అన్నారు అంతేకాకుండా తల్లి పాలు తాగి రొమ్ము గుద్దే రకం కొందరికి ఉందని వారితో మనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ జోగిపేట ఆర్డిఓ పాండు పుల్కల్ తాసిల్దార్ కృష్ణ ఆర్ అండ్ బి డీ ఈ ఈ రవీందర్ మండల అధ్యక్షుడు దుర్గారెడ్డి ఉపాధ్యక్షుడు అంజయ్య పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి మల్లారెడ్డి ఇసోజి పేట గోవర్ధన్ రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గారెడ్డి నత్త దశరథ్ బోయిని శ్రీనివాస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## అభివృద్ధి లక్ష్యంగా ప్రజా పాలన

**– రోడ్ల అభివృద్ధికి 20 కోట్ల 80 లక్షల రూపాయల నిధుల మంజూరు**
**– గ్రామీణ రహదారులకు మహర్దశ**
**– సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు**



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన అందిస్తున్నారని, పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని రహదారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇటీవల 20 కోట్ల 80 లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేసిందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, మంత్రి దామోదర రాజ నరసింహాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో.. నిధులకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధి కోసం ఇటీవల ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని తెలిపారు. ఇందుకు అనుగుణంగా నూతన రహదారుల నిర్మాణం, బ్రిడ్జిల నిర్మాణానికి 20 కోట్ల 80 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. అతి త్వరలో టెండర్లు పూర్తిచేసి పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. నూతన రహదారుల నిర్మాణంతో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు.మంజూరైన పనుల వివరాలు.. 1. పటాన్చెరు మండలం పాశమైలారం గ్రామ పరిధిలోని కిరిబీ పరిశ్రమ నుండి క్యాసారం మీదుగా ఓడిఎఫ్ వరకు రోడ్డు మరియు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి ఒక కోటి పది లక్షల రూపాయలు. 2. పటాన్చెరు మండలం లకడారం నుండి బేగంపేట వరకు హై లెవెల్ బ్రిడ్జి మరియు రోడ్డు నిర్మాణానికి రెండు కోట్ల 50 లక్షల రూపాయలు.. 3. పటాన్చెరు మండలం చిన్న కంజర్ల బైపాస్ రోడ్డు నుండి అండూర్ పి డబ్ల్యు డి రోడ్డు వరకు రహదారి నిర్మాణానికి 60 లక్షల రూపాయలు.. 4. పటాన్చెరు మండలం భానూరు గ్రామ పరిధిలోని పి డబ్ల్యూ డి రోడ్డు నుండి నందిగామ మీదుగా క్యాసారం వరకు రోడ్డు నిర్మాణానికి కోటి రూపాయలు.. 5. పటాన్చెరు మండలం భానూరు గ్రామ పరిధిలోని మంజీరా రోడ్డు నుండి బుల్కాపురం వరకు రోడ్డు నిర్మాణానికి 3 కోట్ల రూపాయలు. 6. పటాన్చెరు మండల పరిధిలోని రామేశ్వరం బండ నుండి మాదారం మీదుగా వడకపల్లి వరకు హై లెవెల్ బ్రిడ్జి మరియు రోడ్డు నిర్మాణానికి 50 లక్షల రూపాయలు. 7. జిన్నారం మండల పరిధిలోని వావిలాల నుండి జంగంపేట వరకు రోడ్డు నిర్మాణానికి ఒక కోటి 56 లక్షల రూపాయలు. 8. జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామం నుండి రాళ్లకత్వ తాండా వరకు రోడ్డు నిర్మాణానికి ఒక కోటి 80 లక్షల రూపాయలు. 9. జిన్నారం మండలం శివానగర్ గ్రామం నుండి కొడకంచి వరకు రోడ్డు నిర్మాణానికి మూడు కోట్ల రూపాయలు.. 10. గుమ్మడిదల మండల పరిధిలోని కొత్తపల్లి నుండి నాగిరెడ్డిగూడెం మీదుగా శివాయిగూడ వరకు రోడ్డు నిర్మాణానికి ఒక కోటి 50 లక్షల రూపాయలు.. 11. గుమ్మడిదల మండల పరిధిలోని గుమ్మడిదల నుండి బొంతపల్లి దేవాలయం వరకు రహదారి నిర్మాణానికి రెండు కోట్ల 90 లక్షల రూపాయలు. 12. గుమ్మడిదల మండలం అన్నారం గ్రామ పరిధిలోని పిడబ్ల్యుడి రోడ్డు నుండి ఎక్స్ సర్వీస్మెన్ కాలనీ వరకు రహదారి నిర్మాణానికి ఒక కోటి పది లక్షల రూపాయలు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు.